18వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,9 ఏప్రిల్ 2025


## ఈ నెల 12న ప్రభుత్వ బాలికల
# జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా

### - గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభి వృద్ధి సంస్థ సౌజన్యంతో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు జాబ్ మేళా ను ప్రారంభి స్తారు. సుమారు 12 కంపెనీలకు చెందిన మానవ వనరుల రిసోర్స్‌పర్సన్స్ ద్వారా నిరుద్యోగులకు అర్హత ధ్రువపత్రాలు పరిశీలన, అనంతరం ముఖాముఖి

- తరువాయి 2లో..

## అంగరంగ వైభవంగా వాడపల్లి వెంకటేశ్వరుని
# కళ్యాణ మహోత్సవం



- పోటెత్తిన భక్తజనం
- గోవింద నామస్మరణతో మార్మోగిన వాడపల్లి గ్రామం
- ఘనంగా జరిగిన స్వామివారి రథోత్సవం
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు, డిప్యూటీ కలెక్టర్ నిశాంతి







**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో ఈఆలయం అలరారుతుంది. విద్యుత్ దీపాల అలంకరణతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన కళ్యాణ వేదికవద్ద పండితులు ఖండపల్లి రాజేశ్వర వరప్రసాద ఆచార్యులు ఆధ్వర్యంలోకళ్యాణ ఘట్టాన్ని కమనీయంగా నిర్వహించారు. స్వామి వారిని అమ్మవార్లను సుగంధద్రవ్యాలతో అలంకరించి పల్లకిలో వేదమంత్రాలు వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో స్వామివారిని కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి రజిత సింహాసనంపై ఆశీనులను చేశారు. స్వామివారికి కళ్యాణోత్సవంలో భాగంగావిశ్వక్సేనపూజ, పుణ్యాహ వచనము, పాదప్రక్షాళన,వస్త్రసమర్పణ,గోదానం,మధు ప్రాశన లజ్ఞాష్ట కములు, సుముహూర్తం కన్యాదానం మాంగళ్య ధారణ, యజ్ఞోప వీతధారణ,తలంబ్రాలు, బ్రహ్మముడి,మాలా పరివర్తనం, మహదశీర్వ చనం, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాదవితరణ తదితర కార్య క్రమాలను వైభవోపేతంగా జరిపించారు.స్వామి, అమ్మవార్లకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దంపతులు, డిప్యూటీ కలెక్టర్ నిశాంతి, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్‌రావు,ఆర్డీవో శ్రీకర్‌డి.ఎస్.పి సుంకర మురళీ మోహన్,దేవాదాయశాఖఅధికారులు పాల్గొనిస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణ వేదిక సమీపంలో భక్తులు వెలిగించిన కర్పూర దీపాలు ఆకట్టుకున్నాయి.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఎస్.రాము ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**వైభవంగా వెంకన్న రథోత్సవం..**కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి రథోత్సవ కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ పురవీధుల్లో

- తరువాయి 2లో..

## రెవెన్యూ అంశాల
# అర్జిల పరిష్కారంపై కార్యశాల

-వ్యవస్థ పారదర్శకంగా పబ్లిక్ డొమైన్‌లో ప్రదర్శించాలి
-రెవెన్యూ - సర్వే విభాగాలు ఒకదానితో ఒకటి అనుసంధానం ఉన్న విభాగాలు
-బాధ్యతల నిర్వహణలో నైతికత కలిగి ఉండాలి
-గణాంకాల మెరుగుదల, నాణ్యత,సంతృప్తి విధానంలో అర్జీలు పరిష్కారం -కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** పిజిఆర్ఎస్ అర్జీలు పరిష్కారం ఒక ఎండార్స్ మెంట్ కారదు, అందులో సంబంధించిన ఉత్తర్వులు ఖచ్చితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి ఆర్డీవో, తహశీల్దార్లు, మండల

- తరువాయి 2లో..



## రైతులకు అండగా
# కూటమి ప్రభుత్వం
### -ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.మండలంలోని అవిడి గ్రామంలో గోరింకలకాలువలో డ్రైన్‌పూడిక తొలగింపు పనులను ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులపక్షాన నిలబడుతుందని అన్నారు.గత ప్రభుత్వ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని కనీసం కాలువలు, డ్రెయిన్లను పట్టించుకున్న పాపాన పోలేదనివిమర్శించారు.

- తరువాయి 2లో..

# విద్యతోనే సమాజ అభివృద్ధి



### - విద్యాభివృదే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం
### - ఎమ్మెల్యే శిరీషదేవి

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** విద్యతోనే సమాజ అభివృద్ధి చెందుతుందని విద్యా అభివృదేలక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రంప చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. మండల కేంద్రమైన రాజఓమ్మంగిఆదర్శ పాఠశాల నందు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే శిరీషదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయవాడ హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంస్థ రూ.17లక్షలతో మండలంలోని 27 పాఠశాలలకు విద్యార్థుల సౌకర్యార్థంబల్లలు, కుర్చీలు,బ్లాక్ బోర్డులు, వాటర్ ట్యాంక్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈసందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ మననియోజకవర్గంలో కొన్ని

- తరువాయి 2లో..

# అంగరంగ వైభవంగా వాడపల్లి వెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం







మొదటిపేజీ తరువాయి

రెండు గంటలు పాటు రథాన్ని వేలాదిమందిభక్తులతోకన్నుల పండువగా మడవీధుల్లో విహరింపజేశారు. తొలుతగా అమ్మవారిని శ్రీవారిని ఊరేగింపుగా తోడ్కొని వచ్చి ఎదుర్కోలు మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. లక్షలాది మంది భక్తులతో పురవీధులు భక్త జనంతో పులకించాయి. ఈరథోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ఆర్డీవో శ్రీకర్ డి.ఎస్.పి మురళీమోహన్, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకట్‌రాజు,సీఐ విద్యాసాగర్,తాసిల్దార్ రాజేశ్వర రావు,ఎంపీడీవో వెంకట్‌రామన్,ఎస్ఐ ఎస్.రాము, సిబ్బంది పాల్గొన్నారు. **ఇబ్బందులు లేకుండా చర్యలు..**కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కల్యాణోత్సవం రథోత్సవం కార్యక్రమంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది. దానికి తగ్గట్టుగా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు,సీఐ విద్యాసాగర్,ఎస్ఐ ఎస్.రాము, పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఇతరుల పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకున్నారు.

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా...

– పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు చిరంజీవి మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పిఠాపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్, మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మార్క్ శంకర్ అగ్ని ప్రమాదంలో గాయాలు అయినట్లు వచ్చిన వార్త షాక్‌కి గురి చేసిందని, బాబు త్వరగా కోలుకోవాలనీ, భగవంతుని ఆశీస్సులు సదా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మెర్లపాలెం సచివాలయం సమిపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. తూర్పుగోదావరి జిల్లా జిల్లా గజ్జిరం గ్రామానికి చెందిన జీవరత్నం మోటర్ బైక్‌పై వెళుతుండగా వెనుక నుండి లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవి చింది. అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

## విద్యుత్ లోడ్ క్రమబద్ధీకరించుకోండి

ఏపీ ఈపీడీసీఎల్ డి.ఈ.నరసింమూర్తి

**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** విద్యుత్‌లోడును క్రమబద్ధీకరించేం దుకు ప్రభుత్వం కల్పించిన సదుపా యాలను వినియోగదారులు సద్విని యోగం చేసుకోవాలని ఏపీ ఈపీడీ సీఎల్ తాడేపల్లిగూడెం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.నరసింహ మూర్తి ఒక ప్రకటనలో కోరారు. ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ తీసుకున్న వినియోగ దారులు అదనంగా విద్యుత్ ఉపయోగిస్తున్నారన్నారు. విద్యుత్ ఉపకరణాల అవసరంపెరగడంతో విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. ఇటువంటిసందర్భంలో వినియోగదారులు అధికంగా విద్యుత్తును ఉపయోగిస్తున్నారన్నారు. వినియోగానికి తగ్గట్టుగా రుసుము చెల్లించకపోవడంతో పెనాల్టీలు విధించే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు వినియోగాన్ని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 50% రాయితీ ఇస్తోందన్నారు. ఒక కిలో వాట్ కనెక్షన్ తీసుకున్న వారందరూ క్రమబద్ధీకరించుకోవాలనికోరారు.విద్యుత్ వినియోగ దారులు తమ సమీప విద్యుత్ ఉపకేంద్రాలలో సంప్రదించి విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా రాయితీపై సరఫరాను పెంచుకోవాలని తెలిపారు.

## విద్యతోనే సమాజ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

చోట్ల భవనాలు లేకుండా రేకుల షెడ్లలో,తాటాకులపాకలలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తు న్నారని, పక్కా బిల్డింగులు లేక, అలానే పాడుపడ్డ భవనాలలో విద్యను బోధిస్తుంటే వర్షాకాలంలో పెచ్చులుడి విద్యార్థులపై పడే ప్రమాదం ఉందని ఇక్కడ పరిస్థితిని ప్రభుత్వ పెద్దల వద్ద వివరించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టడం వల్ల ఆర్థికంగా కొంత ఇబ్బందులు తలఎత్తిన మీఅందరూ సహకారంతో విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యలో మార్పులు తీసుకు వచ్చి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది అన్నారు. లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలకు స్టార్‌లరేటింగ్ ఇవ్వడం జరిగితే మన నియోజకవర్గానికి 1 స్టార్,2స్టారుతప్ప ఫైవ్‌స్టార్ వచ్చిన దాకలాలలేవన్నారు.హౌసింగ్ కార్పొరేషన్ పరిశ్రమల వారు వారికి వచ్చిన లాభాలలో మనం నియోజకవర్గాన్ని గుర్తించి ఈ విధంగా సహాయం చేయడం మన అదృష్టం అన్నారు. హట్కో చైర్మన్ మాట్లాడుతూ మన రాజధాని అభివృద్ధి కొరకు 11 వేల కోట్లు ఇవ్వడం జరిగింది అన్నారు. మండలంలో మిగిలిన పాఠశాల కు అలానే జిల్లా పరిషత్ పాఠశాలకు సహాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే చేతుల మీదగా వినతి పత్రాన్ని హట్కో చైర్మన్ కు అందజేశారు. అనంతరం రూ 10 లక్షలతో జరుగుతున్నవట్టిగడ్డ రిజర్వాయర్ వంట కాలువ పూడిక తీత పనులను ఎమ్మెల్యేశిరీష దేవి పరిశీలించారు.

తొలితగా ఎమ్మెల్యే శిరీషాదేవి దంపతులు కమ్మరి పేటలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే దంపతులకు సాధారంగా ఆహ్వానం పలకడం జరిగింది. ఆలయ నిర్మాణంలో తమ వంతు సహాయం చేస్తామని ఎమ్మెల్యే దంపతులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లోధా లక్ష్మణరావు, గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన్న కేశవ్, గణజాల తాతారావు, మోహన్ కుమార్, సావిత్రి, జనసేన మూర్తి, బారంగిఅనుదీప్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, ఎంఈఓ సత్యనారాయణ దొర, సురయ్య రెడ్డి, ఉపాధ్యాయులు, సి ఆర్ పిలు ,కూటమి నాయకులు ఉన్నారు.

## ఈ నెల 12న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా

మొదటిపేజీ తరువాయి

ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల నిర్వహణకై అభ్యర్థులను ఎంపిక చేస్తారని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డి.హరిశేషు తెలిపారు. కావున నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడే విధంగా జీవనోపాదులు పొందాలని ఆకాంక్షించారు. మంగళవారం జాబ్ మేళా గోడపత్రికను మరియు మాండేటరీ రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్ పత్రికను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ గోళ్ల రమేష్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అంశాల అర్జిల పరిష్కారంపై కార్యశాల

మొదటిపేజీ తరువాయి

సర్వే అధికారులతో రెవెన్యూ అర్జీలు,వాటిపరిష్కార విధానం,ఐవిఆర్ఎస్ ఫిర్యాదులుపై ప్రతిస్పందన వ్యవస్థ పై కార్యశాల నిర్వహించడం, వారి సూచనలు సలహాలు మేరకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, అర్జిల పరిష్కార విధానం లో మూడు ప్రధాన అంశాలు గుర్తెరిగి పనిచేయాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో పర్యటించరా..?, నోటీస్ జారీ చేశారా..?వారి నుంచి సమస్య వినాలి, సమగ్రంగా తెలుసుకోవాలన్నారు. అర్జిల పరిష్కార విధానంలో జవాబుదారీతనం ఖచ్చితంగా పాటించాలని కోరారు. అర్జీలు పరిష్కారం దిశలో సంఖ్య కాదు నాణ్యత ప్రమాణాలు ముఖ్యం అన్నారు. వ్యవస్థీకరణ విధానంలో మెరుగైన పనితీరు చూపడంలో సూచనలు సలహాలు క్షేత్ర స్థాయిలో చూపే పనితీరుకు నిదర్శనం అన్నారు.సమస్య పరిష్కారం విధానంలో అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఆచరణ సాధ్యం చూపాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు గ్రామ స్థాయి నుంచి అర్జీలు పరిష్కార మార్గం పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రతి వారం అర్జీలు పరిష్కారం పై సమీక్ష నిర్వహిస్తున్నారనీ పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాల్లో అభ్యంతరం లేని ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 278 దరఖాస్తులు మాత్రమే వొచ్చాయని, ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా దరఖాస్తుకు అవకాశం ఉందని పేర్కొనడం ప్రజల్ని చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమబద్ధీకరణ కోసం మండల పరిధిలో ఎటువంటి స్థలాలు లేదని తహసిల్దార్ ధ్రువపత్రం జారీ చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి బి..లక్ష్మి నారాయణ, వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, తహసిల్దార్‌లు, మండల సర్వేయర్‌లు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

రైతులకు అండగా ఉంటామని అందుకే రైతులకు ఉపయోగకరమైన పనులు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రిక్షాలు ప్రారంభించిన ఎమ్మెలే సొంగ రోషన్



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** నగర పంచాయితీని స్వచ్ఛ చింతల పూడిగా తీర్చి దిద్దాలి అని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పిలుపుని చ్చారు. మంగళవారం సాయంత్రం నగర పంచా యతీ కమిషనర్ పావని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పుష్‌కార్ట్స్ (రిక్షాలు )ప్రారంభించారు. పరిసర ప్రాంతా లను ఎల్లపుడు పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త వేయడానికి చెత్త బుట్టలను పుష్‌కార్ట్‌లను ఉపయోగిం చాలని ,పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు బాధ్యతతీసుకోవాలిఅని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# కాకినాడలో పెద్దయెత్తున ప్రజాదర్బార్












**– పాల్గొననున్న పలువురు నాయకులు**

**– ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారం ది.09.04.2025 తేదీన బుధవారం ఉదయం 10 గంటలకు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయములో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమ ములో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రు, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరావు (కొండబాబు), ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, తుని శాసనసభ్యులు యనమల దివ్య, ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, కాకినాడ రురల్ కో–ఆర్డినేటర్ పిల్లి సత్యనారా యణమూర్తి, కో కో–ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) పాల్గొని ప్రజలు, నాయకులు, కార్యాకర్తల వద్ద నుండి వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. కావున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకొని వినతులను సమర్పించి ఈ అవకాశాన్ని సద్విని యోగము చేసుకొనవలసినదిగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ కోరారు.

# జాతీయ రహదారి బాధితులకు న్యాయం చేయాలి




**– 'దిశ' సమావేశంలో ఎంపీపీ బంధం శ్రీదేవి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం ఐ.పోలవరం నుండి నిర్మాణం చేపట్టిన జాతీయ రహదారి పనులకు సంబంధించి నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం (దిశ ) ఛైర్మన్, అరకు పార్లమెంట్ సభ్యులు గుమ్మా తనూజరాణి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఎంపీపీ బంధం శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం మండలం పరిధిలోని వివిధ సమస్యలపై రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి మాట్లాడారు. ముఖ్యంగా జాతీయ రహదారి 516–ఇ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే రంపచోడవరం మండలం ఐ.పోలవరం కూడలిలో బష్ షెల్టర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. కాగా అటవీశాఖ అభ్యంతరాలు వలన నిలిచిపోయిన ఏజెన్సీ ప్రాంతంలోని రహదారులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మండల పరిషత్ జనరల్‌బాడీ సమావేశాలకు హాజరుకాని అధికారులుపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో లేబర్ డిపార్ట్మెంట్ పనితీరు, ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన ప్రజా ప్రతినిధులు విషయంలో ప్రోటోకాల్ సక్రమ ంగా అమలు చేయకపోవడం, మండలంలో అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో సమస్య లపై ఎంపీపీ శ్రీదేవి మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో నిర్మించవలసిన గ్రావెల్, మెటల్ రహదారులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తాటివాడ, బూరుగుబంద గ్రామాల మధ్యలో కూలిపోయిన కల్వర్టు పునర్నిర్మాణం చేపట్టాలని, సిరిగిందలపాడు ఆయకట్టు మరమ్మత్తులు చేయాలని కోరారు. ముసురుమిల్లి ఎత్తిపోతల పథకం, భూపతిపాలెం పంట కాలువ మరమ్మత్తులు, భూపతిపాలెం, ముసురుమిల్లి జలాశయాల్లో టూరిజం అభివృద్ధిలో భాగంగా బోటింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాల న్నారు. జీడిమామిడి పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని, పామాయిల్ పంట పెద్ద మొత్తంలో సాగు చేసేందుకు ప్రోత్సాహకాలు కల్పించాలన్నారు. అలాగే వ్యవసాయానికి త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా కల్పించాలని ఈ సమావేశంలో ప్రస్తావించడం జరిగిందన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎంపీపీ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భముగా ఆమె జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేసారు.

## జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి




**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఇటీవల నిలిచిపోయిన జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సృష్టి కాంట్రాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తేదారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, గుత్తేదారులతో సమావేశం నిర్వహించి రిటైనింగ్ వాల్, గడర్లు సర్వీస్ రోడ్లు అప్రోచ్ రోడ్లు మడికి, చొప్పెల్ల చెముడులంక వద్ద సర్వీస్ రోడ్ల నిర్మాణంపై సమీక్షించారు. అదేవిధంగా పాసర్లపూడి – మామిడికుదురు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ త్వరిత గతిన మట్టితో నింపుతూ పటిష్ట పరచాలని వీటికి సమాంతరంగా గడర్లు కాస్టింగ్, అప్రోచ్ సర్వీస్ రోడ్లు నిర్మాణాలను చేపడుతూ ఒప్పందం మేరకు సెప్టెంబర్ నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారుల భద్రత మరియు ప్రమాదాల నివారణ కొరకు మడికి చొప్పెల్ల, చెముడు లంక గ్రామాల వద్ద జాతీయ రహదారికి అనుబంధంగా సర్వీస్ రోడ్లను నిర్మించి స్థానిక ప్రజానీకం రాకపోకలకు మార్గం సుగమం చేయాలన్నారు. ఎంతోకాలంగా నిలిచిపోయిన పాసర పూడి–మామిడికుదురు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు భూసేకరణ జరిగి నంత మేరకు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి ఆర్డీవో కే.మాధవి, జాతీయ రహదారులు అథారిటీ ఆఫ్ ఇండియా పథక సంచాలకులు సురేంద్రనాథ్, జాతీయ రహదారులు 216 సహాయ ఇంజనీర్ వెంకటరమణ, సృష్టి కాంట్రాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తేదారుడు రామకృష్ణ, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఏసు బాబు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# 10 తేదీన ముంపుకు గురవుతున్న 32 గ్రామాల కమిటీ సభ్యులతో సమావేశం

**– ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్**



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు డివిజన్లోని మూడు మండలాలైన చింతూరు, వీ.ఆర్.పురం, కూనవరం మండలాలకు పదో తారీఖున ఐటీడీఏ కార్యాలయంలో 32 గ్రామాల సభ్యులతో పోలవరంపై సమావేశం జరుగుతుందని చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ తెలిపారు. ఫేజ్ 1బిలో ముంపుకు గురి అవుతున్న గ్రామాల యొక్క ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు పీసా కమిటీ మెంబెర్స్‌తో ఐటిడిఏ చింతూరు మీటింగ్ హాల్ నందు గ్రామాలవారిగా భూమికి భూమి మరియు అర్ & ఆర్ కాలనీ ల కొరకు ఎంపిక చేసుకునే భూమి వంటి అంశాలపై గ్రామాలవారిగా ది. 10.04.2025 నాడు ప్రజా అభిప్రాయ సేకరణ కోసం గ్రామాలవారీగా కమిటీ సభ్యులతో ప్రాజెక్ట్ అధికారి ఇంటరాక్ట్ అవటం జరుగుతుంది అన్నారు. ఇప్పటికే 32 గ్రామాలకు గాను 14 గ్రామాలకు ఆర్ & ఆర్ గ్రామ సభలు పూర్తి చేయటం జరిగినది అని మరియు కొన్ని గ్రామాల ప్రజలు భూమికి భూమి మరియు ఆర్ & ఆర్ కాలనీలకు భూమి గురించి తీర్మానాలు మరియు వారి అభిప్రాయాలు ఇచ్చుయున్నారని,ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క అభిప్రాయాలు మరియు ప్రజలు ఇక్కడ నుంచి తరలి వెళ్ళిన తరువాత అర్ & ఆర్ కాలనీల నందు వారికి ఎటువంటి జీవనోపాధి మరియు నైపుణ్య శిక్షణ అవకాశాలు కావాలో వంటి అంశాల మీద అభిప్రాయలు సేకరించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు సేకరించిన తర్వాత ప్రత్యేక కార్యాచరణ రచించి ప్రతిపాదనలను ప్రభుత్వంకి అందించడం జరుగుతుంది అని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన యువతి యువకులకు ఎటువంటి వృత్తి నైపుణ్య శిక్షణలు అవసరమో అభిప్రాయాలు సేకరించి వృతి నైపుణ్య విభాగంలో శిక్షణకు ప్రణాళికలు రూపొందిస్తాం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అందరూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు మరియు తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొంటారు అని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. 32 ముంపు గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మరియు పిసా కమిటీ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు ప్రతి గ్రామం నుండి పది మందే రావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తెలిపారు. ఎటువంటి అవాంతరాలు కలిగించకుండా ఈ సమావేశంలో పాల్గొని వారి యొక్క గ్రామ శ్రేయస్సు కోసం వారి గ్రామం తరుపున వారి యొక్క అభిప్రాయలు ప్రాజెక్టు అధికారి వారికి మరియు సదరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి తెలుపవచ్చు అని అన్నారు.

# సులబ్ కాంప్లెక్స్ కార్మికుల జీతాలు చెల్లించండి

**– ఏఐటియుసి నాయకులు రామకృష్ణ డిమాండ్**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** సులబ్ కాంప్లెక్స్ కార్మికుల జీతాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు సాకా రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... వారికి ఇచ్చే రూ. 4000/- రూపాయలు జీతం ఐదు నెలలో తరబడి ఇవ్వపోవడంతో కార్మికులు ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే జీతాలు చెల్లించకపోతే ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ముత్యాల లక్ష్మి, ధనాల నూకమ్మ, రాయవరపు దుర్గ, రాయవరపు శారద, బొత్స మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పశుబీమా చేయించుకోండి

**– డిడి షేక్ అహ్మద్ షరీఫ్**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్** ఏజెన్సీ ప్రాంతంలోని రైతులు తమ పశు వులకు తప్పనిసరిగా పశు బీమా చేయించుకోవాలని రంపచోడవరం పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ అహ్మద్ షరీఫ్ అన్నారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగి వెటర్నరీ హాస్పిటల్ రికార్డులను మంగళవారం ఆయన పరిశీలించారు. సాధారణ తనిఖీలో భాగంగా విచ్చేసిన డిడి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో5 ఏరియా హాస్పిటల్, 19 వెటర్నరీ అసిస్టెంట్ హాస్పిటల్ ఉండగా సచివాలయానికి ఒక యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ ఎల్ల వేలలా రైతులకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారన్నారు. గత నెల గాళ్ల వ్యాధి ఇంజక్షన్ నాలుగు నెలల పశువులకు బూస్ట్ డోస్ ఈ నెల 11 నుండి చిట్టిక వ్యాధి టీకాలు వచ్చే నెల ఒకటి నుండి దోమవ్యాధి వ్యాక్సిన్ వేయడం జరుగుతుంది అన్నారు. ప్రతి సంవత్సరం అనిమల్ హెల్త్ క్యాలెండర్ టైం టేబుల్ ద్వారా పశువులకు వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలానే ప్రతి రైతు 15% వాటాతో పశువులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆవు గేదెలకు 3 సంవత్సరాలకు, మేక గొర్రెలకు ఒకటి గాని రెండు సంవత్సరాలు గాని ఇన్సూరెన్స్ చే యించుకోవాలి అన్నారు. ఏజెన్సీ లో పశువులు మేకలు గొర్రెలు తరసుగా చనిపోతూ ఉంటాయని ప్రభుత్వం ఇన్సూరెన్స్ కు 85% చెల్లిస్తుందని అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ కోరారు. అలానే డివిజన్ పరిధిలో4 పశు వైద్యశాలలు శిథిలావా స్థితిలో ఉన్నాయని వాటిలో ఒకటీ రాజ ఓ మ్మంగి పశు వైద్యశాల ఉందని ఇందు నిమిత్తం కొత్త భవనం కొరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ తరుణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా దేవదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద మంగళవారం సిబ్బంది వెంకటరమణ పర్యవేక్షణలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులు, బాటసారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు కష్టపడి చదవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరంలో ప్రవేశించిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. జీవితంలో ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమైనదని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పుస్తకాల వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు కొంతమేర ఆర్థిక భారం తగ్గనుందని ఎమ్మెల్యే బండారు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు,బూసి భాస్కర రావు,పల్లి యేసు,బీర ఇస్సాక్,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండాలి

**– పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పాఠశాలలకు విద్యార్థులను చేరవేయు ప్రైవేట్ పాఠశాల బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ అన్నారు. పేపర్ పట్టణ ఎస్సై వి. మణికుమార్ మరియు సిబ్బంది సహాయంతో డ్రైవర్లు యొక్క డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ మరియు వెహికిల్ ఫిట్నెస్ డాక్యుమెంట్స్ తనిఖీలు నిర్వహించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు విద్యార్థుల భద్రతల గురించి అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, అదేవిధంగా వాహనం నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడకూడదని, విద్యార్థుల యొక్క భద్రతే ముఖ్యమని గుర్తించాలన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నియమాలకు అంతరాయం కలిగించి అధిగమించినట్లయితే... సదరు డ్రైవర్లతో పాటు సంబంధిత యాజమాన్యం మీద కూడా చర్యలు చేపడతామన్నారు.

# అత్యంత ఘనంగా డాన్ బోస్కో ప్రిపరెటర్ స్కూల్ పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ డే





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** పిల్లలకు మొదటి ఉపాధ్యాయురాలు తల్లి అని, వారు చిన్నతనం నుంచి మంచి అలవాటులతో మంచి వాతావరణంలో పెంచి విద్యాబుద్ధులు నేర్పితే భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారని డాన్ బోస్కో సంస్థ రెక్టర్ రెవరెండ్ ఫాదర్ బాలరాజ్ పేర్కొన్నారు. మంగళవారం డాన్ బోస్కో ప్రిపరెటరీ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ డే అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులకు సరదా సన్నివేశాలతో కూడిన ఆటపాటలను నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిలకు మ్యూజిక్ చైర్స్,, రిప్మ్ డాన్స్ సర్కిల్స్, టగ్ ఆఫ్ వార్ గేములు ఫాదర్ యోహాన్ సిస్టర్స్ ఉపాధ్యాయినీయులతో నిర్వహించారు. నిరంతరం బిజీగా ఉండే తల్లిదండ్రులకు ఈ గేములు సంతోషంతోపాటు సంతృప్తినిచ్చి సమాజంలో బంధాలను పెంపొందించేందుకు ఇటువంటి ఆటపాటలు సంతోష నింపుతాయని తల్లిదండ్రుల పేర్కొనడం విశేషం. ఈ సందర్భంగా ప్రిపరేట్ స్కూల్ హెడ్ మిస్టర్స్ సిస్టర్ జెస్సీ జోసెఫ్ మాట్లాడుతూ సాధారణంగా స్కూల్లో పేరెంట్స్ మీటింగ్ మాత్రమే నిర్వహిస్తారని కానీ తమ స్కూల్లో విద్యార్థులకు తల్లిదండ్రులతో కుటుంబ సభ్యులతో పెద్దలతో ఎలా బంధాన్ని నిలుపుకోవాలో పెంపొందించుకోవాలో చిన్నతనం నుండే నేర్పిస్తామని అందులో భాగంగానే విద్యార్థులు తల్లిదండ్రులకు గ్రాండ్ సెలబ్రేషన్స్ డే నిర్వహించి విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలని దానిపై ఆధ్యాత్మికతతో కూడిన బంధాన్ని పెంపొందించి సమాజంలో ఉన్నత స్థానానికి విద్యార్థులు చేరుకోవాలని లక్ష్యంతో మీకు తెలియజేయడానికి ఈ గ్రాండ్ సెలబ్రేషన్స్ మీటింగ్ ఏర్పరచామని ఆమె పేర్కొన్నారు. అలాగే ఈ స్కూల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్యాం బాబు మాట్లాడుతూ విద్యార్థులుకు నేడు తల్లిదండ్రులు విద్య కన్న ముందు సెల్‌ఫోన్‌తో సహవాసం చేసే అలవాట్లు నేర్పిస్తున్నారని సెల్‌ఫోన్ తుపాకీ కన్నా ప్రమాదకరమని వాటి ప్రభావం పిల్లలపై చాలా చూపుతుందని భవిష్యత్తులో ప్రమాదకరంగా తయారయ్యే అవకాశం ఉందని కాబట్టి వారిని సెలఫోన్ దూరంగా ఉంచి కుటుంబ సభ్యులతో పెద్దలతో బాంధవ్యాలను పెంపొందించే ఏర్పాట్లు చేయాలని వారు కోరారు.

అనంతరం ఆటపాటల్లో గెలుపొందిన విద్యార్థులు తల్లిదండ్రులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ యోహాను, సిస్టర్ శాంతి, జెస్సి జోసెఫ్, ఉపాధ్యాయులు యార్లగడ్డ జ్యోతి, కౌరు రేవతి, పోలుమాటి శ్రీ సుధా, వడ్లమూడి రేష్మి, నక్క శిరీష, గౌతం ఆశ, కత్తులు రామజ్యోతి, సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజవోలు మరియు బొమ్మూరు గ్రామములలో పంట కోత ప్రయోగం

**- ఎకరాకు 60 బస్తాలు దిగుబడి**
**- ఆశాజనకంగా రబీ పంట.. పంటకోత ప్రయోగంలో వెల్లడి**
**- సిపివో (జేడీ) ఎల్ అప్పల కొండ**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్లో రబీ పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని జిల్లా గణాంకశాఖ జాయింట్ డైరెక్టర్ ఎల్. అప్పలకొండ తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని రాజవోలు గ్రామములో మంగళవారం క్షేత్ర స్థాయిలో క్రాప్ కటింగ్ విధానాన్ని పరిశీలించారు. రాజవోలు వ్యవసాయ క్షేత్రంనందు పంటకోత ప్రయోగము చేయగా, ప్రయోగ ప్లాటునందు (5%శ5ఎ%) 30.250 కిలో గ్రాములు మరియు బొమ్మూరు గ్రామ వ్యవసాయ క్షేత్రంనందు పంటకోత ప్రయోగము చేయగా, ప్రయోగ ప్లాటునందు (5%శ5ఎ%) 25.310 కిలో గ్రాములు దిగుబడి వచ్చినట్లు జిల్లా గణాంకశాఖ జాయింట్ డైరెక్టర్ ఎల్. అప్పలకొండ తెలిపారు. బొమ్మూరు గ్రామములోని గిరిజన సంక్షేమ హాస్టలును సందర్శించి విద్యార్ధులును విద్యా బోధన , భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకొనడము జరిగినది. ఉప గణాంక అధికారి జె. సూర్యనారాయణ , వ్యవసాయ విస్తరాణాదికారి పీటర్, గ్రామ వ్యవసాయ సహాయకులు యం. హేమంత్ నాగసురేష్ , ఎస్. రాహుల్ , కె. దుర్గాబాబు , ఎస్.బి.ఐ. భీమా అధికారి , ఎల్. శ్రీధర్ బాబు , రైతు కంటిపూడి ఉమా వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపాలెం గ్రామ పంచాయతీకి మంజూరైన నూతన ట్రాక్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లను మంజూరు చేసింది. అందులో భాగంగా జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామపంచాయతీకి మంజూరైన నూతన ట్రాక్టర్ ను జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా టాక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సేకరించిన చెత్తను తరలించేందుకు గ్రామ పంచాయతీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టాక్టర్లు మంజూరు మంజూరు చేస్తున్నారని ఈ ట్రాక్టర్ల ద్వారా గ్రామాల్లో సేకరించిన చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకున్న విషయం తెలిసిందేనని ఇప్పటివరకు చిన్న వాహనాల్లో మాత్రమే సేకరిస్తూ వస్తున్నారు. ఇప్పుడు జనాభా అధికంగా ఉన్న గ్రామాలకు ట్రాక్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా అవి శుభ్రంగా ఉండటంతోపాటు ఏరోజుకారోజు గ్రామంలోని చెత్తను తరలించేందుకు దోహదపడను న్నాయి. ప్రజారోగ్యం కోసం కుటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కూడా తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు,పడాలబాలాజీ,పడాలరాంబాబు, పడాలదుర్గ, పరాలవిష్ణుమూర్తి, గొనిపాటి రాజు, తాతపూడి సత్తిబాబు,పొండ్రు బాలనాగు,కట్టమూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి, పొగాకు పంటలకు గిట్టు బాటు ధర కల్పించండి



**కూనవరం,మేజర్‌న్యూస్ :** మండలంలోని లింగాపురం సీపీఎం గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ.. మంచి ప్రభుత్వం అని గొప్పలు చెప్పే కూటమి నాయకులు ప్రభుత్వం రైతులు బాధలు పట్టకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. వరదలు వచ్చి పంటలు నీట మునిగి చాలా ఇబ్బందులు పడి ప్రైవేటు అప్పులు తెచ్చి మంచి రేటు ఉందని మిర్చి పంట సాగు చేస్తే పండిన పంటలు కు ధర పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రభుత్వం స్పందించక పోవటం బాధాకరం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దగ్గర మిర్చి రేటు మార్కెట్ గురించి మాట్లాడింది అబద్ధం అని ప్రస్తుతం మార్కెటు రేటును చూస్తే అర్థం అవుతుందని అన్నారు. అలాగే పొగాకు పంట సాగు చెయ్యమని చెప్పిన కంపెనీలు పంట పండిన తర్వాత రైతులు ను మోసం చేస్తుంటే కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది అని విమర్శించారు. ప్రభుత్వం రైతుకు అమ్మే డీజిల్ ధర మాత్రం ప్రతి ఏడాది పెంచుతుంది కానీ రైతు పండించిన మిర్చి ధర సగానికి సగం తగ్గిపోతుంటే రైతులకు న్యాయం చేయడం లేదని అన్నారు.దళారీ వ్యవస్థను తగ్గించి మార్కెట్ సదుపాయం ప్రభుత్వం కల్పించాలనిప్రతి మండలంలో మిర్చి కి శీతల గిడ్డంగులు నిర్మించాలని డిమాండ్ చేసారు. రుణసాదుపాయం రైతులకు కల్పించాలని అన్నారు.పొగాకు పంటను ఎటువంటి షరతులు లేకుండా రైతు కోసిన విధంగానే కంపెనీలు కొనుగోలు చెయ్యాలని, పొగాకు ఒప్పంద రేటును ప్రభుత్వం చొరవ తీసుకొని ఇప్పించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులును ఏ విధంగా ఆదు కోవటానికి ప్రయత్ని స్తుందో అదే విధంగా మిర్చి, పొగాకు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,సర్పంచ్ సోడె శంకర్ మాజీ సర్పంచ్ సోడె రాఘవయ్య ,సోడె రత్నబాబు పాల్గొన్నారు.

# క్రీడల పట్ల ఆసక్తిని కనబరుస్తూ క్రీడా ప్రతిభను చాటాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** క్రీడల పట్ల ఆసక్తిని కనబరుస్తూ క్రీడా ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఇంజనీర్లకు సూచించారు. స్థానిక దండోరా కమ్యూ నిటీ వారు అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు డ్రీమ్ 2కె25 పేరిట స్పోర్ట్స్ మీట్ నిర్వహించి విజేతలకు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ డిపిఆర్ఈవో పి.రామ కృష్ణారెడ్డిల చేతుల మీదుగా విజేతలకు మెమెంటోలు, షీల్డ్ బహుకరించారు. ఈ స్పోర్ట్స్ మీట్ క్రీడలను ఆది నుండి వెన్నంటి ఉండి ముందుకు తీసుకొనివెళ్లిన పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్యం రాంబాబు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సహాయం, ఇంజనీర్లుగా పదోన్నతి పొందడానికి డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ తరపున కృషి చేస్తానని తెలిపారు. పిఆర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.ఎస్.రాజకుమార్ మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. జిల్లా గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య విభాగం కార్యనిర్వహక ఇంజనీరింగ్ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ సిబ్బంది నమ్మకాన్ని కాపాడుకోవాలన్నారు. క్రికెట్ విన్నర్స్ కొత్తపేట బృందాన్ని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ రాము, సిపిఓ పి.వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లు, డ్రైనేజీ విభాగం కార్య నిర్వాహక ఇంజనీర్ ఎం.వి.వి.కిషోర్, అన్ని డిపార్ట్మెంట్ ఇంజనీర్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు సుమారు 400 మంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు సముచిత గౌరవం ఇవ్వాలి

– ఎంపీపీ గంగాధర్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులు సముచిత గౌరవం ఇవ్వాలని కొత్తపేట మండల పరిషత్ అధ్యక్షుడు మార్గాన గంగాధర్ సూచించారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గంగాధర్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు శాఖల అధికారులతో ఆయా సమస్యలపై చర్చించారు.ప్రభుత్వ క్రీడా మైదానంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న క్రికెట్ శిక్షణ కోర్టుపై అధికారుల అలసత్వం పై ఎంపిటిసి వీళ్ళ రాజు విద్యాశాఖ అధికారులను నిలదీయగా అధికారులు స్పందిస్తూ వెంటనే ఆ నిర్మాణాన్ని నిలిపివేసామని బదులిచ్చారు.మండల పరిధిలోని నిర్మిస్తున్న ఆర్%ఞ%బి రోడ్లపై ఆరా తీశారు.అలాగే గ్రామ పంచాయితీ పరిధిలో జరిగే శానిటేషన్ ఇతర విషయాలపై చర్చించారు.డ్వాక్రా యానిమేటర్లు సంఘాల నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని వాడపాలెం గ్రామ సర్పంచ్ త్సామా బాబు ఆరోపించారు.దీనిపై అవగాహన కల్పిస్తూ పలుచోట్ల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ నరేష్ కుమార్ ఏపీవో విశ్వనాథ్‌ను అదేశించారు.ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరుగుతున్నాయని ఎంపిటిసి పల్లి శాంతి అన్నారు.అలాగే ఏటి గట్టుపై చెత్త వేసి దానికి నిప్పు పెట్టడం వల్ల వచ్చే పొగతో ప్రధాన రహదారిపై ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు పరిసరాల్లో ఉండే రైతులకు నివాసులకు ఇబ్బందికరంగా ఉంటుందనే అంశాన్ని లేవనెత్తారు.ఈ విషయంపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు.అనంతరం ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు ఆహ్వానం అందడం లేదంటూ వాపోయారు దీనిపై ఎంపీపీ స్పందిస్తూ ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి ఆ పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం అందించాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ డి.రాంబాబు, ఎంపీటీసీసభ్యులు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ కిక్ బాక్సింగ్ కాంపిటీషన్స్‌లో రాజమహేంద్రవరం విద్యార్థుల హవా





**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :**

ఏప్రిల్ 5,6 తారీకు కర్నూలు నందు జరిగిన స్టేట్ కిక్ బాక్సింగ్ కాంపిటీషన్స్‌లో రాజమండ్రి జిల్లాకి సంబంధించిన 13మంది విద్యార్థులు విద్యార్థినీలు అత్యధిక ఘనతను సాధించి గోల్డ్ మెడల్స్‌ని కైవసం చేసుకోవడం జరిగింది. ది షావులెన్ డ్రాగన్ టైగర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ అండ్ ఫౌండర్ బిసామ్యూల్ రాజు నందు తర్ఫీదై విజయాన్ని సాధించుకుని త్వరలో కోల్కతాలో జరగనున్న వాక్కు ఇండియా కిక్ బాక్సింగ్ నేషనల్‌కి ఎంపికై వెళుతున్న విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్‌గా శుభాభినందనలు తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు



**రాజవోమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని వ్యవసాయ శాఖ , ఇతర అనుబంధ శాఖలు సమన్వయంతో ప్రకృతి వ్యవసాయం పై స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద మంగళవారంసమావేశం నిర్వహించారు. ఎంపీడీవో యాదగిరిశ్వరరావు అధ్యక్షతనప్రకృతి వ్యవసాయంఅమలు చేయుటకు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కన్వర్జెన్సీ సమావేశం ఏర్పాటు చేశారు.ప్రకృతి వ్యవసాయం అమలులో అన్ని రకాల లైన్ డిపార్ట్ మెంట్స్ కలసి ఆయా శాఖల్లో జరుగు కార్యక్రమాలు గురించి తెలియజేయడం జరిగింది. డిపార్టమెంట్ వారిగా జరిగే కార్యక్రమాలను సమావేశంలో వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలను తినడం వలన ఆరోగ్యం, ఆదాయం, ఆనందం కలుగుతుంది అని తెలియజేయడం జరిగింది. రసాయన ఎరువులు వాడకం వలన వాతావరణంలో అలానే నేలలో కలిగే మార్పులను తెలియపరిచి దానికి భిన్నంగా ఇప్పుడు ప్రకృతి వ్యవసాయ విధానాలను ప్రతీ గ్రామంలో అమలు చేయలని ఎంపీడీవో తెలియజేయడం జరిగింది .

డివిల్ ఎంపీశ్రీనివాసు ప్రకృతి వ్యవసాయంలో మండలంలో జరుగు తున్నటి వంటి విధానాలను క్లుప్తంగా వివరించడం జరిగింది. రానున్న 5సంవత్సరంలలో ఏ విధంగా కార్యక్రమాలు అమలు చేస్తామనేది మండల్ లెవెల్ కమిటీగురించి, యాక్షన్ ప్లాన్ఇవ్వాలని ఎంపీడీవో కోరారు. ఈ సమావేశంలో 2025 సంవత్సరం కే ఏ పిప్రణాళిక ప్రతీ గ్రామం లో వున్న పంటలు మరియు విస్తీర్ణం ఆధారంగా సర్వే చేయాలని, ఈ సర్వేని వాళ్ళ యొక్క మొత్తం విస్తీర్ణంకి నవధాన్యాలు కొనుగోలు కొరకు గ్రామ సంఘంలో లోన్ తీసు కొని, పిఎండి ఎస్ కిట్స్ తయారు చేసి రైతులకి అందించాలని ప్రకృతి వ్యవసాయ విభాగం డివిఎం శ్రీనివాస్ తెలియచేయుట జరిగింది. ఈ సమావేశానికి అగ్రికల్చర్, హార్టికల్చర్, ఫారెస్ట్, ఎన్ఆర్ఈజిఎస్, వెలుగు, ఏపీ సిఎన్ఎఫ్, ఎడ్యుకేషన్ అధికారులు పాల్గొన్నారు.

## నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మండలం లోని, దుప్పలపూడి గ్రామంలో అక్రమంగా నాటు సారావిక్రయిస్తున్న వ్యక్తిని ప్రోహిబిషన్ & ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేసి, అతను వద్దనుండి ఐదు లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. దుప్పలపూడి గ్రామంలో నాటు సారా విక్రయాలు జోరుగా సాగుతుందన్న సమాచారంతో రంగంపేట ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు మెరుపు దాడి చేసి మండలి అన్ని బాబు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. నాటు సారా కాయడం, నాటు సారా నిల్వలు కలిగి ఉండడం, నాటు సారా విక్రయించడం చట్టరీత్యా నేరమని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు అన్నారు.

# రీసర్వేపై ఆర్డీవో సమీక్ష



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** మంగళవారం పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారిణి కే. శ్రీరమణి పెద్దాపురం డివిజన్ పరిధిలోని 11మండలాల,రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లు మరియు మండల సర్వేయర్స్‌కి ఆర్డీఓ రీసర్వేకి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీ రమణి రిసర్వేకి సంబంధించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్లు,సర్వే య ర్లు, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

- తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్
- తుమ్మలపల్లి రమేష్ సొంత ఖర్చులతో నిర్వహణ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. తుమ్మల పల్లి రమేష్ సొంత ఖర్చులతో నిర్విరామంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్‌గారు ఆధ్వర్యంలో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తు న్నారని,ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాజానాల శ్రీను, మండపేట కాటా రాజు,మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు, సూరపురెడ్డి నరేష్, రేపూరి శ్రీను, పాలెం బాబీ ఇతరులు పాల్గొన్నారు.

# సృజనాత్మక ఆలోచనలను వెలికి తీసేందుకు అటల్ ల్యాబ్స్ దోహదం



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** విద్యార్థినీ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలను వెలికి తీసేందుకు అటల్ ల్యాబ్స్ దోహదం చేస్తాయని అటల్ ల్యాబ్స్ రాష్ట్ర సమన్వయ అధికారి పి.వెంకటేష్ తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిధి లోని పేరూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ ల్యాబ్ ను రాష్ట్ర పరిశీలకులు పి.వెంకటేష్, జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష సంయుక్తంగా సందర్శించారు.ఈసందర్భంగా రాష్ట్ర సమన్వయ అధికారి మాట్లాడుతూ విద్యార్థినీవిద్యార్థుల్లో దాగివున్న శాస్త్ర సాంకేతికత ఆలోచనలను మరింత అభివృద్ధి పరిచేందుకుఅటల్‌ల్యాబ్స్ ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. జిల్లాలో పేరూరు జడ్పీ ఉన్నత పాఠశాల అటల్ ల్యాబ్ కేంద్రంగా ఉందని, దీని పరిధిలో 5అటల్ స్పోక్ స్కూల్స్, 41జనరల్ అటల్ ల్యాబ్ స్కూల్స్ పనిచేస్తున్నాయన్నారు. అటల్ ల్యాబ్స్‌నిర్వహణ వాటి పనితీరును మరింత మెరుగ్గాతీర్చిదిద్దేందుకు కృషిసల్పాలనిఅధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న అటల్ ల్యాబ్స్‌లో ఉండే పరికరాలను ఆయన నిశితంగా పరిశీలించి భద్రతపరంగా ప్రత్యేకమైన చొరవ తీసుకో వాలని సంరక్షణ చర్యలను పటిష్ట పరచాలన్నారుఐ అటల్ ల్యాబ్స్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు పలుసూచనలు జారీచేశారు. విద్యార్థులు పాఠ్యాంశాల్లో ఉండేఅంశాలను అటల్‌ల్యాబ్‌ద్వారా ప్రయోగపూర్వకంగా తెలుసుకునేలా అటల్ ల్యాబ్ కార్యక్రమాలు ప్రస్ఫుటంగా ఉండాలని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీమ్ భాష మాట్లాడుతూ త్వరలో 26 పీఎం శ్రీ స్కూల్స్‌లో అటల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా అటల్ ల్యాబ్స్ నిర్వ హించవలసిన రికార్డులను సక్ర మంగా నిర్వహించాలని, జిల్లా సైన్సు అధికారి గిరజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం ప్రతినెలా దానికి సంబంధించిన నివేదికను జిల్లా కేంద్ర కార్యాలయానికి సమర్పించాలన్నారు.

సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి రాంబాబుతో కలిసి ల్యాబ్స్ లను సందర్శించా ఉన్నారు. అటల్ ల్యాబ్స్ నిర్వహణ మరియు పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా సైన్స్ అధికారిని, అకాడమిక్ మోనిటరింగ్ అధికారులను జిల్లా విద్యా శాఖ అధికారి రాష్ట్ర సమ న్వయ అధికారి ప్రశంసిం చారు. పేరూరు జడ్పీ ఉన్నత పాఠశాల అమలాపురం బాలురు ఉన్నత పాఠశాలను కూడా వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రటరీ బి.హనుమంత రావు పాల్గొన్నారు.

# అర్ధ శతాబ్ది పూర్తయిన ధర్మరాజుకు కార్మికులచే ఘన సత్కారం



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏభై ఏళ్ళ క్రితం పి.డబ్ల్యు.వర్క్ షాప్ అప్రెంటీస్‌గా విధుల్లో చేరిన యర్రమోతు ధర్మరాజు ప్రథమశ్రేణి సాంకేతిక నిపుణులు గా 31-10-2013 న పదవీ విరమణ చేసారని తెలుగు నాడు పి.డబ్ల్యు.వర్క్ షాప్ %డ% ప్రాజెక్ట్ కార్మిక సంఘం (టీఎన్టీయుసీ) అధ్యక్షులు చిటికెన శ్రీకృష్ణ అధ్యక్షోపన్యాసంలో కొనియా డారు, వర్క్ షాప్‌లో పంప్ హౌస్, లాక్‌ల ఇతర పనులు కొరవడిన పిదప పే బిల్స్, డీ ఏ, వేతన సవరణ, ఇన్కమ్ టాక్స్, జీపిఎఫ్, పెన్షన్ పేపర్లు తయారు చేయుట లో సబ్ డివిజన్, గోదావరి హెడ్ వర్క్స్ డివిజన్ లో పనిచేయు గుమాస్తా లకు సహాయం చేసే వారిని సహచర టర్నర్ బొడ్డుపల్లి ప్రభాకరరావు వివరించారు, 2015 మే డే సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శ్రమశక్తి పురస్కారం అందుకోవడం మా అందరికీ మార్గదర్శి ధర్మరాజు అని పినిశెట్టి సత్యనారాయణ కొనియాడారు, గత ఇరవై సంవత్సరాలుగా ఉమ్మడి, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా టీఎన్టీయుసీ అధ్యక్షులు గా సేవలు అందిస్తున్నారని చిట్టూరి విశ్వేశ్వర రావు అభినందించారు, వర్క్ షాప్ టైమ్ కీపర్ ఎరికె సత్యారావు, వర్క్ ఇన్స్పెక్టర్ రాయల రవి క్రిష్ణ మూర్తి, పితాని సత్యనారాయణ ధర్మరాజు కార్మికుల కు, వర్క్ షాప్ కు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉనికిలి మహాలక్ష్మీ రావు, కుంపట్ల సుబ్బారావు, ముచ్చి జయరాజు, కాదంబరి ప్రభాకర రావు, తొంపల సింహాచలం,కసింకోట సాయి, నీలాపు సూరిబాబు, బోట్ సెక్షన్ సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతర పూలమాలలు, దుశ్శాలువాలతో ధర్మరాజు ను ఘనంగా సత్కరించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు లయన్స్ క్లబ్ కాకినాడ సంకల్ప సభ్యులు మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇ.వి.వి.ఈశ్వర్కుమార్, పాస్ట్ గవర్నర్ డా. బాదం బాలకృష్ణ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం తమ్మవరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో లయన్స్ క్లబ్ సంకల్ప్ లయన్స్ క్లబ్ సహృదయ ఆధ్వర్యంలో మెడికోవెర్ హాస్పిటల్ వారి సౌజన్యంలో మెగా మెడికల్ క్యాంప్ జరిగింది.కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ సమయమంత్రి లావణ్య అధ్యక్షత వహించగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇ.వి.వి.ఈశ్వర్‌కుమార్, పాస్ట్ గవర్నర్ డా. బాదం బాలకృష్ణ విశిష్ట అతిథిగాను మెడికోవెర్ హాస్పిటల్ కాకినాడ సెంటర్ హెడ్ సుభాకరరావు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. మెడికల్ క్యాంపును ముఖ్య అతిథి ఈశ్వర్‌కుమార్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించగా డాక్టర్ చాంబరును డా. బాదం బాలకృష్ణ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. మెడికోవెర్ హాస్పిటల్ సెంటర్‌హెడ్ సుభాకరరావు మెడిసిన్ కౌంటర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా గవర్నర్ ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ మహిళా క్లబ్ అయిన లయన్స్ క్లబ్ సంకల్ప్ మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. డా.బాదం బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాల న్నారు. మెడికోవెర్ హాస్పిటల్ హెడ్ సుభాక రరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పెట్టే మెడికల్ క్యాంప్లకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో డా. మెట్టా వెంకటేష్, జి.వి. చైతన్య, డా.హరిణి, డా. కీర్తి, డా. లక్ష్మీప్రవీణ, డా.సుదర్శన్‌రెడ్డి,డా. వి.వి.ఆర్.వసంత కుమార్ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. అదేవిధంగా మెడికల్ క్యాంప్లో పాల్గొన్న వారికి మెడికోవెర్ వైద్య బృందం బి.పి., షుగర్, ఈ.సి.జి. పరీక్షలు నిర్వహించి ఫ్రీమెడిసిన్ పంపిణీ చేసారు. అనంతరం అతిధులను లయన్స్ క్లబ్ సంకల్ప్ సభ్యులు సాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తమ్మవరం గ్రామ పెద్దలు గొల్లపల్లి అప్పలరాజు, లయన్స్ క్లబ్ ఎల్.సి.ఎఫ్. కో-ఆర్డినేటర్ మెట్టా రాధా, రీజనల్ చైర్పర్సన్ పున్నరాజు రాజేశ్వరీ, జోన్ చైర్పర్సన్ సామా రాజేశ్వరి, ప్రాజెక్ట్ చైర్ పర్సన్ శ్రీదేవి, క్లబ్ సెక్రెటరీ సువర్చల, రత్న మాలతి, సహృద పి.ఎస్.టి.లు రేవంత్ కొప్పిశెట్టి, లక్ష్మీనాగేంద్ర, సాయికృష్ణ పురాణపండ, పెద్ద సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు వర్తించేలా కృషి చేయాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని ఎస్సీ మాదిగ కులస్తులకు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు వర్తించేలా కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. మాదిగ కులస్తులకు న్యాయం చేయాలని కోరుతూ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కార్యాలయంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఎస్సీ మాదిగ కులస్తులైన తమకు ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. కాబట్టి ప్రభుత్వ పథకాలు వర్తించేలా కృషి చేసి, మాదిగ కులస్తులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ మాదిగ కులస్తులు పడుతున్న ఇబ్బందులు వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వాటిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శిరీష దేవి ఎస్సీ మాదిగ కులస్తులు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి ఎన్.చిన్నబాబు, మోర్తా బుజ్జిబాబు, విష్ణుమూర్తి, వేమగిరి అర్జున్, ఎం.వెంకన్న బాబు మాదిగ, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ముగ్గురు బెల్ట్ షాపు నిర్వాహకులు బైండోవర్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలంలో మంగళవారం బెల్టు షాపు నిర్వాహకులు గుడాల గ్రామానికి చెందిన బొంతు వెంకటరెడ్డి, కొమ్ముల వీరబాబు, అద్దంకి సతీష్ లను అల్లవరం మండల ఎగ్జిక్యూటివ్ మ్యాజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరిచి సెక్షన్ 129 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ ప్రకారం బైండోవర్ చేసినట్లుగా అమలాపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి.టి.వి.వి. సత్యనారాయణ తెలిపారు. సదరు బెల్ట్ షాపు నిర్వాహకులకు తాసిల్దార్ వారు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు షూరిటీ విధించినట్లు తెలిపారు.

# ఇర్రిపాక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఇర్రిపాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ మంగళవారం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ప్రతీరోజు మెనూ ప్రకారం భోజనం ఉండాలని, పిల్లలకు రుచికరమైన ఆకుకూరలు, కూరగాయలుతో కూరలు చేయాలన్నారు. వంటపాత్రలు శు భ్రంగా ఉంచాలన్నారు. అనంతరం పిల్లలందరికీ భోజనం వడ్డించారు. ఆయాలను, టీచర్లను పిల్లలను జాగ్రత్తగా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఏ విధంగా అందుకుందో పరిశించామని విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని టీచర్లను కోరమని మణి అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్, జగ్గంపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ బస్వా చినబాబు, తెలుగుదేశం పార్టీ యువ నేత జ్యోతుల సత్యమూర్తి, విద్యార్థిని విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు.